శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త





## జీసస్ ఆశీసులతో ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త** కరుణ, క్షమ, ప్రేమ, సహనం, దయాగుణం ప్రజలకు ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా అందించిన మహోన్నత విలువలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా జిల్లా ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బాధల్ని ఓర్చుకుని తనను నమ్మిన ప్రజల కష్టనష్టాల్లో భాగం పంచుకుని ప్రాణ త్యాగం చేసిన ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. కష్టంలోనే విజ్ఞానం వికసిస్తుందన్న సందేశాన్ని ఇచ్చి అందరినీ సన్మార్గం వైపు నడిపించారని చెప్పారు. సాటి మనిషికి చేతనైనంత సాయం, పొరుగువారిపై ప్రేమ, ప్రతికార్యంలోనూ త్యాగం ఆయన చూపిన బాట అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు బాటలో పయనించి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని, ఆయన కృప, కరుణ అందరిపై ఉండాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.

## ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కందుకూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, కరుణ, జాలి, దాతృత్వం, త్యాగం ఇవ్వన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు, మానవులు వాటిని అనుసరిస్తూ సత్యపథం వైపు నడిచేలా యేసుక్రీస్తు మార్గ నిర్ధేశం చేశారు. ఈ క్రిస్మస్ ద్వారా ప్రజలందరూ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు పొందాలని ఎమ్మెల్యే ఇంటూరి ఆకాంక్షించారు.

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 24,ప్రభాతవార్త:** ప్రేమాభావం, సేవాతత్పరత, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు, కార్పొరేషన్ అన్ని విభాగాల అధికారులకు, సిబ్బందికి, క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ పర్వదిన మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త** జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ ఆనంద్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సేవాతత్పరత, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా జీవించాలని, అందరం కలిసి మెలిసి ఐక్యత చాటుకుంటూ సమాజంలో స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. జిల్లా ప్రజలందరిపై ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ కార్తీక్ జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, క్షమాపణ, దయ, శాంతి, సహనం వంటి సద్గుణాలతో ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన వీఆర్




**కందుకూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త** ఇటీవల జరిగిన సాగునీటి సంఘు ఎన్నికల్లో వీఆర్ కోట సప్లై ఛానెల్ అధ్యక్షుడిగా ఆనందపురం గ్రామానికి రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా మోపాడు గ్రామానికి చెందిన తోకల మాల్యాద్రి ఎన్నికయ్యారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వారిరువురు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలకు సాగు, గ్రామాలకు తాగునీటి విడుదలలో కీలక పాత్ర పోషించే ఈ సాగునీటి సంఘాలకు గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ఫలితంగా కాలువల నిర్వహన సరిగ్గా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నీటి సంఘాల ఎన్నికలు జరపడం ద్వారాతాగునీటి అవసరాల కోసం, పంటల కోసం నీటి విడుదల భవిష్యత్తులో కాలువల నిర్వహనకు సాగునీటి సంఘాల ఎన్నికలు ఉపయోగపడతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుసాగునీటికి ఎన్నికలు జరిపారని పేర్కొన్నారు. ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షుడు తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వడ్డేపల్లి వెంకటరావు, తల్లపనేని మురళీకృష్ణ, రావుల రవి, పైనేడి వెంకటేశ్వర్లు, కొచ్చెర్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## 27 విద్యుత్ చార్జీలకు పెంపు నిరసనగా ధర్నాను విజయవంతం చేయండి

### వైసిపి అధికార ప్రతినిధి : నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి డిసెంబర్ 24 ప్రభాతవార్త** విద్యుత్ చార్జీలు పెంపును నిరసిస్తు ఈనెల 27 న కోవూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతృత్వంలో బుచ్చిరెడ్డిపాళెం వైఎస్ఆర్ విగ్రహాం వద్ద నుండి ఉదయం 9 గంటలకు సబ్‌స్టేషన్ వరకు నిరసన తెలియజేస్తు వెళ్ళి అక్కడ అర్జీలు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వైసిపి అధికారప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన స్దానిక సంస్దల ప్రజాప్రనిధులతో కౌన్సిలర్లతో,సర్పంచ్‌లతో, ఎంపిటిసిలతో సమావేశం నిర్వహించారు. 27 న జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి, ఎన్‌డిసిసి మాజీ చైర్మన్ వీరిచలపతిరావు, పోతిరెడ్డిపాళెం నాయకులు సుబ్బారెడ్డి, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, జిల్లా వైసిపి నాయకులు ఇప్పగుంట విజయబాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్ షాహుల్, బెళ్ళం మల్లారెడ్డి, కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ షకిలా, కంతా అనంతమ్మ, బిట్రగుంట ప్రమీలమ్మ, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, విజిలెన్స్ కమీటి విభాగం సభ్యురాలు బట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్, డాక్టర్ అల్లాబక్ష, కౌన్సిలర్ మోర్ల జయంతి, మోర్ల భరత్, పిడుగు మధు, పెనుబల్లినాయకులు తాళ్ళవెంకటేశ్వర్లు, బాస్కర్, చందు, కడివేటి శ్రీనివాసులురెడ్డి, అవినాష్‌రెడ్డి, ఇస్కపాళెం నాయకులు మధుసూదన్‌రెడ్డి, జొన్నవాడ నాయకులు పిళ్ళిళ్ళ మురళీ, బాలకృష్ణా, సాల్మాన్‌పురం నాయకులు జయరామిరెడ్డి, నరసింహారెడ్డి పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబం24 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 2414క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.094 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 1550, కండలేరు వరద కాలువకు1200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.773మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## వాడి వేడిగా సాగిన జడ్పీ ఏడు స్థాయి సంఘ సమావేశాలు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో 7 స్థాయి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగినది. మొత్తం 7 స్థాయి సంఘాల సమావేశం ఉదయం 10.30 గం ల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొనసాగాయి. ఈ స్థాయి సంఘాల సమావేశం జిల్లా పరిషత్ ,చైర్ పర్సన్ అనం అరుణమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ఏడు స్థాయి సంఘాల సమావేశంనకు జిల్లాలో గల ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరయ్యి వారి వారి విభాగానికి సంబంధించి అనేక అంశాలను వాటి ప్రస్తుత ప్రగతి గురించి హాజరైన సభ్యులకు వివరించారు. మొదటగా పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ శాఖ గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖతో సమీక్ష నిర్వహించారు. సభ్యులు అడిగిన కొన్ని సందేశంలా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వివరణ ఇవ్వడం జరిగింది. రెండొవ అంశం జిల్లా నీటి యాజమాన్య సంస్థతో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శాఖతో, సమీక్షించడం జరిగింది. జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా మత్స్యశాఖ , జిల్లా పశుసంవర్ధఖ శాఖ,జిల్లా ఉద్యానవన శాఖ, జిల్లా ఎ.పి. సీడ్స్ శాఖతో విద్యా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, వైద్య విధాన పరిషత్ శాఖతో స్త్రీ మరియు శిశు సంక్షేమ (ఐసిడిఎస్ శాఖతో నైపుణ్యాభివృద్ధి కేంద్రంతో జిల్లా గిరిజన సంక్షేమ శాఖతో సమీక్ష, జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం సమీక్ష, జిల్లా వెనుకబడిన తరగతుల సంస్థతో సమీక్ష, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖతో సమీక్ష,మైనారిటీ సంక్షేమ ఎ.పి.యస్.పి.డి.సియల్ శాఖ, నీటిపారుదల శాఖతో సమీక్ష నిర్వహించడం జరిగింది.

**ఇరిగేషన్ శాఖ పై ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి అసహనం...** ఈ సమావేశానికి ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ ఎస్సీ తాను అడిగిన వివరణకి నేటికీ 15 రోజులు అవుతున్న జవాబు ఇవ్వకుండా తెచ్చుకుంటున్నారని ఇరిగేషన్ శాఖ వారితో తెలిపారు. అనంతరం శాఖ వారు ఫోన్ చేసి ,ఇవ్వడంతో మైపాడు గేట్ సెంటర్లోని జాఫర్ సాహెబ్ కాలవ కట్ట దగ్గర నిర్వహిస్తున్న దుకాణాలు సంబంధించి ఎవరిని అడిగితే ఇప్పుడు దాకా దానికి సమాధానం రాలేదని ఇరిగేషన్ ఎస్సీ తో చంద్రశేఖర్ రెడ్డి ఫోన్లో తెలిపారు తాను ఒక ఎమ్మెల్సీ అయ్యుండి ఒక అధికారికి పది రోజుల నుండి వివరణ ఇవ్వకుండా నానుస్తున్నారని ఇక సామాన్యుడు పరిస్థితి ఏందని చంద్రశేఖర్ రెడ్డి ధ్వజం ఎత్తారు. ఈ సమావేశానికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయ శ్రీ, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎం.విద్యారమ , జెడ్పిటిసిలు, నెల్లూరు, తిరుపతి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మాతాశిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త** మాతా శిశు మరణాలు జరగకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ అన్నారు. మంగళవారం సాయంత్రం తిక్కన ప్రాంగణంలో మాతా శిశు మరణాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గత మూడు నెలల్లో మూలాపేటకు చెందిన మాధవి, కోవూరుకు చెందిన మునిరత్నమ్మల మెటర్నల్ డెత్ జరగడంతో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పీహెచ్సీ సిహెచ్సి డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో కలెక్టర్ సమీక్ష చేశారు. మరణాలకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మాతాశిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. ఆరోగ్య శ్రీ సదుపాయం ఉన్న మాధవిని అడ్మిట్ చేసుకోకుండా జిజి హెచ్ కి రిఫర్ చేయడంపై ఒక ప్రైవేటు వైద్యశాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తగిన విచారణ చేయాలని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఎన్ఎం, ఆశా వర్కర్ సంబంధిత మెడికల్ ఆఫీసర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డియంహెచ్ ఒకు ఆదేశాలు ఇచ్చారు. ప్రసవాల కోసం ఆసుపత్రులకు వచ్చే హై రిస్క్ కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పిహెచ్‌సి స్థాయిలో హై రిస్క్ కేసులుగా గుర్తించిన వాటిని నూరు శాతం జి జి హెచ్ లో డాక్టర్లకు చూపించి పరీక్షలు చేయించాలన్నారు. ప్రసవం సమయంలో డాక్టర్ల సూచనలు పాటిస్తూ ఆసుపత్రులలో చేరే విదంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో చేరిన దగ్గర నుండి డిశ్చార్జి అయ్యేవరకు ఆశాలు, ఎ ఎన్. ఎం లు వారు ఎలా ఉన్నారో తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ సుజాత, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, అడిషనల్ డిఎంహెచ్వో ఖాదర్ వలీ, జి జి హెచ్ నియర్ గైనకాలజిస్ట్, పీహెచ్సీ డాక్టర్లు, పాల్గొన్నారు.

## అరుదైన న్యూరో చికిత్స కిమ్స్‌లో - మహానగరాలకు మించిన వైద్య సేవలు




**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త** –వైద్యం వరుసగా ఫిట్స్ వస్తూ మెదడు, గుండె, కిడ్నీ లివర్ తదితర అవయవాలు ఎఫెక్ట్ అయిన రోగికి అరుదైన చికిత్స అందించిప్రాణాలు కాపాడిన సంఘటన నగరంలోని కిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చోటు చేసుకుందని ఆ ఆసుపత్రి న్యూరో ఫిజిషియన్ డాక్టర్ అభినయరెడ్డి తెలిపారు. మంగళవారం ఇందుకు సంబందించిన వివరాలను కోలుకున్న రోగితో కలిసి ఆసుపత్రిలో జరిగిన విలేకర్ల సమావేశంలో వివరించారు. గూడూరు పట్టణానికి చెందిన కే.వీరయ్య కుమారుడైన 39 ఏళ్ల రాజేష్ కి 10 రోజుల నుండి జ్వరం వస్తుండేదన్నారు. గూడూరులోని ఆసుపత్రిలో రాజేష్ వైద్యం చేయించుకున్నప్పటికి జ్వరం తగ్గకపోగా ఫిట్స్ రావడం ఎక్కువైందన్నారు. ఈ స్థితిలో రాజేష్‌ని వారం రోజుల క్రితం నెల్లూరులోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. ఇక్కడ ఎమర్జెన్సీ వార్డులో చేర్చుకున్నప్పటికి కంటిన్యూగా ఫిట్స్ వచ్చేవన్నారు. బీపీ పల్స్ కూడా పడిపోయి స్పృహలో లేరన్నారు. ఆ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని అన్ని రకాల పరీక్షలు చేశామన్నారు. ఈ పరీక్షలలో స్క్రబ్టిపస్ అనే ఇన్ఫెక్షన్ వల్ల గుండె, కిడ్నీ, మెదడు తీవ్ర ప్రభావానికి గురయ్యాయని తెలిపారు. సాధారణంగా ఇలాంటి కేసులు 5 శాతం మాత్రమే కోలుకోవడం జరుగుతుందన్నారు. అయితే హైరిస్క్ తీసుకుని చీఫ్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ జగదీష్, జనరల్ ఫిజిషియన్ రవికిరణ్, ఎమర్జెన్సీ విభాగం హెచ్‌డీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, తాను టీమ్ వర్క్ వైద్యం అందించామన్నారు. ఇక్కడ స్ట్రోక్‌కి త్రాంబోలిసిస్– గులియన్ బారో సింద్రోమ్, మయస్తీనియా గ్రావిని, ఇంట్రావీనస్ ఇమ్యునోగ్లోబులిన్, మల్టీపుల్ సీరోసిస్ లాంటి క్లిష్టతరమైన జబ్బులకు రిటుక్సిమాబ్ లాంటి అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలాంటి వైద్యం రాజేష్‌కి అందించినందువల్లనే రోగి కోలుకున్నాడని అన్నారు. చెన్నై లాంటి నగరాలకు వెళ్లకుండా అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి ఇక్కడ ఉన్న ఆధునిక వైద్య పరికరాలు, యాజమాన్యం సహకారమే కారణమన్నారు. కోలుకున్న రోగి డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, డాక్టర్ సతీష్ కుమార్, ఈడీ గిరినాయుడు పాల్గొని డాక్టర్లను అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కందుకూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 3గంటలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 13 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల ఆరోగ్యం విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని, కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ సారధ్యంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ఎంత మొత్తంలో ఖర్చు పెట్టడానికైనా సిద్దంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. పేదల వైద్యం కోసం అందిస్తున్న నిధులను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం మొత్తం 13 మందికి కలిపి రూ.7,63,731లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, తల్లపనేని రవీంద్రబాబు, నాదెళ్ల వెంకటరమణయ్య, ఏకాంబరం వెంకటరావు, సాదు వేణు, ముప్పరాజు కృష్ణారావు, షేక్ షరీఫ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు



**ఆత్మకూరు,డిసెంబర్24,ప్రభాతవార్త:** త్యాగం, కరుణ, ప్రేమ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తమ బోధనల ద్వారా విశ్వమానవాళికి తెలియజేశారని అలాంటి ప్రేమానురాగాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణామయుడు జీసస్ దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో మెలగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అభాగ్యులపై క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శాంతి ప్రతి ఒక్కరిలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అందరూ ఆనందంగా ఉండాలని తెలిపారు.

## కాకాణి అనుచరుడు పై కేసు నమోదు 14 రోజులు రిమాండ్

2-కోర్టు వద్ద నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి







**వెంకటాచలం,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మండల వెంకట శేషయ్య పై లైంగిక వేదింపు దాడి కేసును వెంకటాచలం పోలీసులు నమోదు చేశారు. విద్యుత్ శాఖ లో పని చేస్తూ భర్త మృతి చెందడంతో అతని ఉద్యోగం భార్యకు ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన వెంకటాచలం పోలీసులు నెల్లూరు వద్ద శేషయ్య ను అదుపులోకి తీసుకొని నెల్లూరు రూరల్ పోలీస్టేషన్ కి తరలించారు. శేషయ్య ను అరెస్టు చేశారని విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చెంద్రశఖర్ రెడ్డి భారీగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు నెల్లూరు రూరల్ పోలీస్టేషన్ కు చేరుకున్నారు. శేషయ్యని ఎందుకు అరెస్ట్ చేశారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రాత్రి అంత నెల్లూరు రూరల్ పోలీస్టేషన్లో ఉంచి ఉదయం వెంకటాచలం కి తీసుకొని వచ్చి విచారించారు. శేషయ్య వెంట మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో రావడం తో మంగళవారం శేషయ్య ను నెల్లూరు కోర్టు లో హాజరు పరచగా న్యాయ మూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు

**అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు :** రాజకీయంగా ఎదురు కోలేక అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి, జైలు కు పంపినా భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారం శాశ్వతం కాదని అక్రమ కేసులు బనాయించిన అధికారులకు తిరిగి మూల్యం చల్లిస్తామని హెచ్చరించారు.

## ఒకవైపు సైన్సు అభివృద్ధి చెందుతుంటే మరోవైపు మూఢనమ్మకాలు పెచ్చరిల్లుతున్నాయి



**కావలిరూరల్, డిసెంబర్24 ప్రభాతవార్త :** ఒకవైపు సైన్సు అభివృద్ధి చెందుతుంటే మరోవైపు మూఢనమ్మకాలు పెచ్చరిల్లుతున్నాయని ప్రజలు, విద్యార్థులు సమాజంలోని మూఢనమ్మకాలను ప్రారద్రోలుటకు నడుంబిగించాలని జనవిజ్ఞానవేదిక కావలి పట్టణ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలియచేశారు. కావలి పట్టణంలోని రవి నర్సింగ్‌హోమ్‌నందు జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రముఖ దర్శకులు దాదాసాహెబ్‌పాల్కే అవార్డు గ్రహీత శ్యామ్‌బెనగల్ మృతికి మరియు తబలా విద్వాంసులు జాకీర్ హుస్సేన్ మృతికి ఒక ఐదు నిమిషాలు సంతాపం ప్రకటించడం జరిగింది. అనంతరం కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్, తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. బాల్యవివాహాలు, మాదకద్రవ్యాలు తదితర అంశాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. తమచుట్టూ ఉన్న పర్యావరణమును పరిరక్షించుకుంటూ భావితరాల వారికి ఆరోగ్యవంతమైన సమాజం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరామ్, కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, పట్టణ ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, కందికట్టు నారాయణ, సహాయ కార్యదర్శులు సి.శారద, బండికోటి చలపతిరావు, కార్యవర్గ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, మొగిలిశెట్టి జమున, అమిరిశెట్టి హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెంకట శేషయ్య విషయంలో న్యాయపోరాటం చేస్తాం : కాకాణి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్న మాజీ జడ్పిటిసి సభ్యులు వైఎస్ ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట శేషయ్య ను అరెస్ట్ చేయడం దుర్మార్గమని నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. నెల్లూరు డైకస్ రోడ్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వెంకటశేషయ్య పై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు బనాయించిందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేస్తున్న అక్రమాలపై మాట్లాడినందుకే ఈ కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ ఘటనపై న్యాయపోరాటం సాగిస్తామని తెలిపారు. వైసిపి అధికారంలో ఒక రాగానే అక్రమ కేసులు బనాయిస్తున్న ఈ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ బీసీ వర్గాలకు చెందిన వెంకట శేషయ్య పై అక్రమ కేసులు బనాయించడం దారుణం అన్నారు.

## కెతిగుంట సర్పంచ్ చెక్ పవర్ క్యాన్సిల్ చేసిన డీపీఓ శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మరి పాడు మండలం కేతిగుంట గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్, నాగళ్ళ హరితేజ చెక్ పవర్‌ను డిపిఓ శ్రీధర్ రెడ్డి తాత్కాలికంగా మూడు నెలలపాటు నిలుపు వేశారు. వైస్ సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తమ గ్రామ పంచాయతీలో సర్పంచ్ హరితేజ అవినీతికి పాల్పడుతున్నట్టు దాఖలు చేసిన అర్జీ పై విచారణ జరిపిన శ్రీధర్ రెడ్డి సర్పంచ్ నిధులు డ్రా చేసే అధికారాన్ని చెక్ పవర్ను క్యాన్సిల్ చేస్తున్నట్టు డిపిఓ శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష



**అల్లూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త:** అల్లూరు ఊరు గ్రామంలో నిర్వహించే శ్రీ గంగమ్మ శ్రీ కలుగోళమ్మ శ్రీ పోలేరమ్మ ఉత్సవ ఏర్పాట్లపై మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో కావలి శాసనసభ్యులు దగుబాటి వెంకట కృష్ణారెడ్డి అధికారులతో సమీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ అల్లూరు ఊరు గ్రామంలో నిర్వహించే ఉత్సవ ఏర్పాట్లు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని విద్యుత్ శాఖ పోలీస్ పారిశుద్ధ్యం వైద్య అగ్నిమాపక శాఖ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అల్లూరు ప్రతిష్టను పెంపొందించే విధంగా ముగ్గురు అమ్మల గ్రామోత్సవ రూట్ మ్యాప్ తో సహా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లాలో రాష్ట్రంలో స్థిరపడిన స్థానికులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు వేల సంఖ్యలో చేసే భక్తులకు అమ్మవార్లు దర్శనం నుండి సాంస్కృతి కార్యక్రమాలు వరకు ఉత్సవ కమిటీ సభ్యులు వాలంటరీలను ఏర్పాటు చేసుకొని సమన్వయంతో పని చేయాలని అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పి శ్రీధర్ ఆర్డీవో శ్రీధర్ అల్లూరు కమిషనర్ ఉమామహేశ్వరరావు తహసీల్దార్ లక్ష్మీనారాయణ దేవస్థానం ఈవో చిట్టిబాబు ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

### తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వరస్వామి సేవలో మన్నేటి దంపతులు



**ఉదయగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వరస్వామి అష్టదళ పాద పద్మరాధన సేవలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి- శ్రీ లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి అష్టదళ పాద పద్మంాధన సేవలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటే శ్వర స్వామివారిని మన్నేటి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో నూతన పాలకవర్గం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామిని దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో భక్తులు స్వామిని దర్శించుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని, కూటమి ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి




**కోవూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీలో జరగనున్న భూముల రీ సర్వేకార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం నుంచి మంగళవారం ప్రధాన రహదారిలో భూముల రీ సర్వేకు సంబంధించి గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ భూముల రీ సర్వే కార్యక్రమం పూర్తయిందని, కోవూరు పంచాయతీలో మాత్రం పెండింగ్ ఉందని దానిని కూడా ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు కోవూరు రైతాంగం పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాజర్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ సర్వేయర్లు, వీఆర్‌వోలు ఉన్నారు.

## 27న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**కోవూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 27వ తేదిన జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, దీనిని నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. స్థానిక కళాశాలలో మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, టీసీఎల్, రిలయన్స్ రీటైల్ లిమిటెడ్ వంటి కంపెనీలు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. పదవ తరగతి నుంచి డిగ్రీ, ఐటీఐ, డిప్లమా చదివిన నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాకు హాజరయ్యే సమయంలో ఆధార్ కార్డ్, రెస్యూమ్, బయోడెటా తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 6301529271 , 9704510793 అనే నెంబర్లను సంప్రదించాలన్నారు.

## శ్రీసాయి మహావిద్యాలయలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**నెల్లూరు, డిసెంబరు24 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక వేదాయపాలెంలోని శ్రీ సాయి మహావిద్యాలయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాఠశాల కరస్పాండెంట్ టి . నారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తమ విద్యాసంస్థల్లో అన్నీ మతాల వారి పండుగలను వేడుకగా జరిపి ఆయా పండుగల విశిష్టతను, ఇతి వృత్తాలను విద్యార్థులకు వివరించటం జరుగుతుందన్నారు.సర్వమత సామరస్యం, సహజీవన మాదుర్యం, సమైక్య జాతికి జీవం లాంటిదన్నారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించినప్పుడే దృఢమైన సమాజం ఆవిష్కృతం అవుతుందని పేర్కొన్నారు. జీసస్ ఆశీర్వాదం అందరిపై ఉండాలని కోరారు. అనంతరం క్రిస్మస్ పండుగ సందర్భగా స్టేజ్‌ను ఏసు జీవనవిధానం తెలిసేలా అలంకరించారు. అనంతరం ఏసే పాటలకు విద్యార్థులు నృత్యాలు గావించారు. పలురువు విద్యార్థులు శాంటాక్లాజ్, వేషధారణలు దరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 56.920 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),డిసెంబరు24ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో మంగళవారం ఉదయానికి 56.920 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 1100 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 250 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1350 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 595 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 140 క్యూసెక్కుల చొప్పున మొత్తం 745 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## వైసిపి పోరుబాటను విజయవంతం చేయండి



**ఆత్మకూరు, డిసెంబర్24, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచనలతో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ ర్యంలో కరెంట్ చార్జీల బాదు దుపైఈనెల 27న వైసిపి పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టి ఒదని , దీన్ని అందరూ విజయవంతం చేయాలని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూ రులోని మేకపాటి కార్యాలయంలో ఈనెల 27న నిర్వహించనున్న వైసిపి పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో కరెంట్ చార్జీలు పెంచమని, ఉన్న కరెంట్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన ఆరునెలల కాలంలోనే పేదలపై వేలకోట్లు బాదుతున్న కూటమి సర్కార్‌పై నిరసన సర్వం వినిపించేందుకు నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులోని ఎంజిఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ నుండి విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేస్తారన్నారు. ప్రజలకోసం ప్రజల తరపున చేస్తున్న ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి కుటుంబ సభ్యులు , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు డాక్టర్ ఆదిశేషయ్య, మాజీ సొసైటీ చైర్మెన్‌లు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, జెసిఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, పాలేటి వెంగళరెడ్డి, బత్రెడ్డి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**అనంతసాగరం, డిసెంబర్24,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల , కామిరెడ్డిపాడు గ్రామాల్లో మంగళవారం రాపూరు మండలానికి చెందిన మాజీ మండలాధ్యక్షులు కీర్తిశేషులు పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి కుమారుడు పాపకన్ను నిరంజన్‌రెడ్డి, వెంగంపల్లి ఎంపిటిసి సభ్యులు కనమల వనమ్మ కుమారుడు యనమల కృష్ణారెడ్డి సహకారంతో అంతిమ తీర్పు రిపోర్టర్ ఎం.కృష్ణ ఆధ్వర్యంలో 100మంది ఎస్టీ నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమశిలలో ఎస్టీ, ప్రాజెక్ట్ కాలనీలో మాజీ సర్పంచ్ ఉప్పల విజయకుమార్, కామిరెడ్డి పాడు గ్రామంలోని ఎస్టీకాలనీలో బుట్టి భారతమ్మ , గౌరవరం గ్రామానికి చెందిన కంటే భారత్ లు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అంతిమతీర్పు రిపోర్టర్ , నెల్లూరుజిల్లా ఎపిబిడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ డిసెంబర్ నెలలో చలికాలం దృష్ట్యా ఎస్టీ నిరుపేదలు దుప్పట్లు అందజేయాలనే ఉద్దేశంతో పాపకన్ను నిరంజన్‌రెడ్డి, యనమల కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించి దుప్పట్లకు సహాయం చేశారన్నారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## సిద్దీపురంలో రెవిన్యూ సదస్సు



**సంగం డిసెంబర్ 24 ప్రభాతవార్త :** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో తహసిల్దారు సోమ్లానాయక్ నేతృత్వంలో రెవిన్యూసదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూ సమస్యలపైన అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి , సుధాకర్‌రెడ్డిపాల్గొన్నారు. రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని వార కోరారు. రెవిన్యూ సదస్సులు ద్వారా పలు సమస్యలు పరి ష్కారం అవుతున్నాయని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని అవమానపర్చినా ఖండించరు ఎందుకని

### సిపిఎం సీనియర్ నాయకులు టి మాల్యాద్రి



**కావలిరూరల్, డిసెంబర్24 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా అవహేళన చేసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిలు ఖండించరు ఎందుకని అని సిపిఎం సీనియర్ నాయకులు టి మాల్యాద్రి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.రాధాకృష్ణయ్యలు ప్రశ్నించారు. కావలి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడారు. గత పదిరోజులనుండి పార్లమెంటులో అవమానానికి గురైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి ఆ ముగ్గురూ దేశప్రధాని నరేంద్రమోడీకి భయపడి జైల్లో పెడతారని అనుకుంటున్నారా అని వారు తెలియచేశారు. బిజెపి, ఆర్‌యస్‌యస్, అమిత్‌షాలు చేసినదానికి క్షమాపణలు చెప్పకపోగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఎదురుదాడికి దిగడం ఎంతవరకు సమంజసమని తెలియచేశారు. జెమిలి ఎన్నికల విషయాన్ని, అంబేద్కర్‌కు జరిగిన అవమానాన్ని పక్కదారి పట్టించడాని ఈ ఎదురుదాడి కార్యక్రమం చేపట్టారని విమర్శించడం జరిగింది. ఈ నెల 30వ తేదీన అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని వామపక్షాలు ఇచ్చిన పిలుపుకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, దళితులు, అట్టడుగు వర్గాలవారు, అభ్యుదయవాదులు అందరూ పాల్గొనాలని వారు కోరారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన



**ఉదయగిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని బండగానిపల్లి గ్రామ పంచాయతీ నందు ఎంపీడీఓ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది. తాగునీటి సమస్యలపై, వీధి లైట్లు మరమ్మత్తులపై పంచాయతీ కార్యదర్శికి సూచనలు సలహాలు ఇస్తున్న ఎంపీడీఓ స్వయంగా పని దగ్గర ఎంపీడీఓ ఉండి పని చేయిస్తున్నారు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## డాక్టర్ కిషోర్ రత్నంలో క్రిస్మస్ వేడుకలు




**నెల్లూరు, డిసెంబరు24 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక సరస్వతి నగర్‌లోని డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విదా ర్యర్థులు శాంతాక్లాస్,దేవదూతల వస్త్రదాం ఇల్లోక్యారల్స్ పాడుతూ క్రిస మస్ పండుగ విశిష్టతను చాటిచె ప్పారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్,వాసంతి కిషోర్ లు మాట్లాడుతు సర్వమత ప్రార్థనలు పాఠశాలల్లో నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యకరణ సమాజానికి సర్వమత ప్రార్థనలు ఉపకరి స్తాయన్నారు. అనంతరం వారు జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల జిఎం రామూర్తి నాయుడు,ప్రిన్సిపాల్ నాగేంద్ర, జాస్మిన్, మణిమాల, ఎఓ సునీల్,మేనేజర్ అజయ్ సింగ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు : ఆదాల



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ కుటుంబ సభ్యులకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని మాజీ ఎంపీ తెలిపారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## కృష్ణ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం



**కావలిరూరల్, డిసెంబర్24 ప్రభాతవార్త :** సంయుక్త సేవాసంస్థద్వారా నెల్లూరు పట్టణ నివాసులు కృష్ణ జన్మదినం సందర్భంగా మంగళవారం కావలి పట్టణ పరిసరప్రాంతమైన బుడమగుంట కాలనీలోని నక్కలవాళ్లకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. తమయొక్క సంస్థద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాత కృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. సంయుక్తసేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలను తన స్నేహితుడు జస్వంత్ డానియల్ ద్వారా తెలుసుకుని పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలియచేశారు. కృష్ణకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## నలంద ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌నందు ఘనంగా ప్రీక్రిస్మస్ వేడుకలు



**కావలిరూరల్, డిసెంబర్24 ప్రభాతవార్త :** కావలిపట్టణం కోఆపరేటివ్ కాలనీలోఉన్న నలంద ఆక్స్ ఫర్డ్ స్కూల్‌నందు ప్రీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా రెవరెండ్ పాస్టర్ ఈదూరి జయపాల్ పాల్గొని మాట్లాడారు. క్రీస్తుజననం మానవాళికి ఒక శుభవర్తమానమని మనం తెలియక చేసిక పాపాలను క్షమించే అధికారం ఉన్న దేవుని కుమారుడు క్రీస్తు అని మన పాపాలను ఆయన మీద వేసుకుని కల్వరి శిలువలో తమ ప్రాణాలను పణంగా పెట్టాడని తెలియచేశారు. త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపమని తెలిపారు. ఇందులో భాగంగా నలంద ఆక్స్ ఫర్డ్ స్కూల్ డైరక్టర్ మాట్లాడారు. ఏసుక్రీస్తు అందరికి ప్రభువు అని, లోకరక్షకుడని, లోకంలో ఉన్న పేదలపట్ల ప్రతిఒక్క మనిషి దయ, ప్రేమ, జాలి, కరుణ కలిగి ఉండాలని పేదల అవసరాలలో తోడుగా ఉండి వారికి సహాయసహకారాలు అందించాలని మానవాళి అందరిని ప్రేమతో ఒకేత్రాటిపై నడిపించాలని ఇది క్రీస్తు జననం యొక్క వర్తమానమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు కాకర్ల స్ఫూర్తి



**వింజమూరు, డిసెంబర్24,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో గతమెన్నడూ ఎవరూ చేయని విధంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని విశ్రాంత డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. మంగళవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ప్రాంగణంలో క్రిస్మస్ సందర్భంగా నియోజక వర్గంలోని క్రిస్మస్ సోదరులకు ట్రస్ట్ ద్వారా స్వీట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మాశిలామణి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు కేంద్రంగా నాలుగు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని సుమారు 150చర్చిలకు ప్రతి క్రిస్మస్‌కు స్వీట్లు పంపిణీ చేసి ప్రతి ఇంట క్రిస్మస్ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలన్నదే కాకర్ల సురేష్ లక్ష్యమన్నారు. ఈ ఏడాది కూడా ఒకరోజు ముందుగానే నియోజకవర్గంలోని అన్ని చర్చిల పరిధిలోని పాస్టర్లకు, చర్చ్‌లకు వచ్చేవారి కోసం స్వీట్లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఏడాది తన చేతులమీదుగానే ఈకార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టడం సంతోషకరమన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజానీకం కోసం ఎంతో మంది అభాగ్యులను ట్రస్ట్ ద్వారా ఆదుకున్నారన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, నిరుపేద వ్యాపారులకు తోపుడు బండ్లు, పేదల ఆకలితీర్చేందుకు అన్నక్యాంటీన్, పల్లెప్రజల ఆరోగ్యంకోసం ఆరోగ్యసంజీవిని, ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ ఏడాది క్రిస్మస్ ను క్రైస్తవ సోదరులు ప్రేమ, కరుణ, సేవా గుణాలను అలవరుచుకొని క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధురెడ్డి, సందిరెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌చార్జీలపెంపుపై జరిపే పోరుబాటను జయప్రదం చేయండి



**వింజమూరు, డిసెంబర్24,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏర్పడిను ఆరునెలల వ్యవధిలోనే కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్ఆర్‌సిపి పిలుపుమేరకు ఈనెల 27న ఉదయగిరిలో చేపడుతున్న వైసిపి పోరుబాటను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం వింజమూరులోని ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి అవసరమయితే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని బూటకపు హామీలను ఇచ్చిన చంద్రబాబు అధికారం చేపట్టగానే విద్యుత్ చార్జీల బాదుడు మొదలుపెట్టారని వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కాటంరవీంద్రారెడ్డి, పల్లాల కొండారెడ్డి,మాగంటి శ్రీనివాసులునాయుడు లు మండిపడ్డారు. వినియోగదారులే కరెంటును అమ్మేలా చేస్తారంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని తుంగలో తొక్కారన్నారు. పెరిగిన చార్జీలకు నిరసనగా ఈనెల 27న ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో చేపడుతున్న వైఎస్ఆర్‌సిపి పోరుబాటకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. పెంచిన విద్యుత్‌చార్జీలను ప్రజలపై భారం మోపకుండా ఉండాలని డిమాండ్ చేశారు. గడిచిన ఆరునెలల్లో విద్యుత్ వినియోగదారులపై మోపిని 15,485కోట్లు భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, వరికుంటపాడు మండల కన్వీనర్ మందవ తిరుపతినాయుడు, మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మద్దూరి చిన్నికృష్ణారెడ్డి, మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, నీలం సంజీవరెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, కాండాయపాళెం సర్పంచ్ చిందే నారాయణ, ఇతర నేతలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



**వింజమూరు, డిసెంబర్24,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రైస్తవసోదరులకు పవిత్రమైన క్రిస్మస్ పర్విదినాన్ని ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. సర్వమానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగదినమన్నారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చని ఏసుప్రభువు తన జీవితం ద్వారా నిరూపించారన్నారు. క్రీస్తు మార్గం లో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటుచేసుకొని జీవితాన్ని శాంతిమయం చేసుకోవాలన్నారు. సర్వమానవాళికి మేలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**ముత్తుకూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**ముత్తుకూరు మండల పరిధిలో పని చేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడుగా ముత్తుకూరు విఆర్ఓ పోలయ్య, ఉపాధ్యక్షుడుగా మల్లూరు విఆర్ఓ సురేష్, కార్యదర్శిగా బ్రహదేవి విఆర్ఓ ప్రసాద్, సహాయకార్యదర్శిగా తాళ్ళపూడి విఆర్ఓ పవన్, కోశాధికారిగా ముత్తుకూరు 2 విఆర్ఓ స్పందనలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన విఆర్ఓ సంఘం నాయకులకు సంఘం గౌరవ సభ్యులు నారాయణ, శ్రీనివాసులు, భక్తవత్సల రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలి సిపిఎం నేతలు డిమాండ్



**కావలి, డిసెంబర్24 ప్రభాతవార్త** : కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిచాలని, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని సిపిఎం నేతలు డిమాండ్‌చేశారు. మంగళవారం ఏరియా వైద్య శాల ఏఓ సుమతిని కలిసి వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, యర్రంశెట్టి కృష్ణ మోహన్‌లు మాట్లాడారు. కావలి పట్టణం చుటు ప్రక్కల ప్రాంతాలవారికి ప్రధానమైన ఈ వైద్యశాలకు వందలాదిమంది వైద్యంకోసం వస్తుంటారన్నారు. యాక్సిడెంట్‌కేసులు కూడా వస్తున్నా యన్నారు. కావలి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం రోగులకు అందడంలేదన్నారు. పెరాలసిస్ కేసులు, గర్భిణీస్త్రీలతోపాటు చిన్నచిన్న కేసులకుకూడా వైద్యం చేయకుండా పరికరాలు లేవంటూ నెల్లూరుకు పంపడం దారుణమన్నారు. దీంతో పేదలు డబ్బులులేక నానా ఇబ్బందులు ఎదుర్కొం టున్నా రన్నారు. ప్రభుత్వ పాలకులు, ప్రభుత్వం ఈ వైద్యశాలలో కార్పొరేట్ వైద్యం అందిస్తుందని పదేపదే బాకాలు ఊదుతున్నారేతప్ప ఆచరణలో లేదన్నారు. ఆసుపత్రి ఆవరణంలో రోడ్డుకూడా సక్రమంగాలేక గుంటలుపడి మట్టిరోడ్లను తలపిస్తుందన్నారు. రోగుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేవన్నారు. డ్రైనేజీ సమస్యకూడా ఉందన్నారు. ఆసుపత్రి ప్రధానగేటువద్ద వైద్యశాల పేరుతో బోర్డుకూడా లేని దుస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరైనవైద్యం అందించాలని వైద్యశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించి పేదలకు ఉన్నతవైద్యం అందించాలని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మధుకమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన దూది రాఘవన్



**విడవలూరు, డిసెంబర్24, ప్రభాతవార్త:** మండలంలో నీటి సంఘాల ఎన్నికలలో భాగంగా దంపూరు గ్రామానికి చెందిన దూది విజయ రాఘవన్ చౌకచర్ల నీటిసంఘల చైర్మన్ గా ఏకగ్రీకంగా ఎంపిక కావడంతో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సాలవాలి కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన పదవి బాధ్యతలను రైతుల పట్ల అందుబాటులో ఉండి సేవలందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే రుణం మరువలేనిదని ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవూరు రామప్రసాద్, ఒగు నాగేశ్వరరావు, రాంబాబు, భార్గవ్, పర్వతూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి పూజలు



**విడవలూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మండలం పార్లపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామికి మంగళవారం కార్తీక మాస విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ఆకుమాల, వడమాల, తులసి మాలలతో అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని జై హనుమాన్ జై హనుమాన్ టు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉదయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## యూరియా అందుబాటులో ఉంది ఏవో వెంకటకృష్ణయ్య



**విడవలూరు, డిసెంబర్ 24 ప్రభావతవార్త:** మండలంలో రైతులందరూ వర్షాలు సూచనల మేరకు వరి నాట్లు వేయాలని స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు వరి నాట్లు వేయరాదు రైతన్నల కోసం యూరియా అందుబాటులో ఉందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరరామయ్యకి నివాళులర్పించిన చేజర్ల



**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, మాజీ టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర సతీమణి జ్యోతి, మాజీ కార్పొరేటర్ ఓం.ప్రకాష్ తండ్రి సుందరరామయ్య, సోమవారం పరమపదించగా నెల్లూరు కిసాన్ నగర్‌లోని వారి నివాసంలో మంగళవారం వారి పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి నివాళులర్పించారు. వీరితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా నివాళులర్పించారు.

## ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం డిశంబరు 24, ప్రభాతవార :** యేసుక్రీస్తు జన్మదిన సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలందకి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని శింగమ నేనిప ల్లెలో నూతనంగా నిర్మించిన హోలీ స్పిరిట్ ఒలీవా మినిస్ట్రీస్ ప్రార్దనా మందిరాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా క్యాం డిల్స్ వెలిగించారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు అందించిన ప్రేమ కరుణ, జాలి, దాతృత్వం, త్యాగం తదితర మహోన్నత సందేశాలు మానవాళి మనుగడకు ఎంతో దోహదం చేస్తున్నాయని అన్నారు. ఇవి ఆయన జీవితం ద్వారా మానవాళికి అందించిన మహోన్నత సందేశాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ముతానియేలు, గ్రామ సర్పంచ్ అంజమ్మ భర్త తెదెపా సీనియర్ నేత అత్తోట వెంకటేశ్వర్లు, తెదెపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, బత్తిన మాల్యాద్రి, కసుకర్తి నవరత్నం దువ్వూరి రమేష్, ఎన్నార్‌జీఎస్ సీనియర్ మేట్ గౌడపేరు ప్రసాద్, అనిల్‌బాబు, కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మార్గశిర మంగళవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భ ంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఉభయకర్తలుగా శ్రీ రామభక్త హనుమాన్ సేవా బృందం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివస్



**నెల్లూరు, డిసెంబర్ 24 , ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు నగరంలోని ఏసీ నగర్‌లో ఉన్న సత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, వైకె ఆచారి పాఠశాలల్లో వీర బాలల దివాస్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సావర్కర్ విచ్చేశారు. పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ వీర బల్ దివాస్, డిసెంబర్ 26న జరుపుకుంటారని ఇది వీరత్వం మరియు త్యాగం యొక్క స్ఫూర్తితో నిండిన రోజు అని ఇది 10వ సిక్కు గురువు గురు గోవింద్ సింగ్‌జీ యొక్క చిన్న కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతే సింగ్ యొక్క బలిదానం జ్ఞాపకార్థం. అని 9 మరియు 7సంవత్సరాల వయస్సు గల ఈ యువ రాకుమారులు తమ విశ్వాసాన్ని విడిచిపెట్టడానికి నిరాకరించినందుకు సజీవంగా చంపబడ్డారన్నారు. భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రధానమంత్రి, యువ సాహిబ్జాదాస్, జోరావర్ సింగ్, ఫతే సింగ్‌ల ధైర్య సాహసాలు, త్యాగాలను గౌరవించేందుకు వీర్ బల్ దివస్‌ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ డిసెంబరన 26న జాతీయ దినోత్సవంగా ప్రకటించారని, వారి అసాధారణ ధైర్యాన్ని స్మరించుకుందామని వారి స్ఫూర్తిదాయకమైన కథను భవిష్యత్తు తరాలలో వారి మనసుల్లో సజీవంగా ఉంటుందని అన్నారు. సమాజంపై వీర్ బల్ దివాస్ ప్రభావం చాలా లోతైనదని, విస్మృమైనదని అది దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వం పట్ల గర్వం, గౌరవాన్ని కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా యువత రానికి ధైర్యసాహసాలు, విశ్వాసాల కోసం దృఢంగా నిలబడటం వంటి విలువలను నేర్పిస్తూ స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, మండల అధ్యక్షులు జేవీటి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి మింగా కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు అశోక్ నాయుడు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గంటా విజయశ్రీ, మారం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరు,పెద్దపాలెంలో గ్రామసభ



**విడవలూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** మండలం ఊటుకూరు, పెద్దపాలెం గ్రామ సచివాలయంలో రెవిన్యూ సదస్సు గ్రామసభ కార్యక్రమాలు తహసీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పలు సమస్యలపై అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని పరిశీలన చేసి పరిష్కారం చేస్తామని గ్రామ సభలో తెలియజేశారు. అదేవిధంగా ఆధార్ లేనివారు నమోదు కొరకు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, రీస్ సర్వే డిటి, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బుర్రా మధుసూదన్‌యాదవ్



**కందుకూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మహిమానిత్యమైన పరిశుద్దుడు క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగును తీసుకువచ్చిందని తోటి వారి పట్ల ప్రేమ, కరుణ కలిగి జీవించాలని క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కందుకూరు నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూ దన్‌యాదవ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సంతోష, ఆనందోత్సవాలతో క్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచానికి వెలుగు పంచిన క్రీస్తు జన్మదినం మానవాళికి పండుగ లాంటిదని అన్నారు.

## క్రిస్మస్ వేడుక ముస్తాబులు



**విడవలూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** నేడు జరుగుతున్న పవిత్ర యేసుక్రీస్తు జన్మదిన వేడుకలకు ఆయా ఆలయాలలో విద్యుత్ దీపాలతో వైభవంగా ముస్తాబులు క్రైస్తవ సోదర సోదరీమణులు ఏర్పాటు చేశారు. శత్రువులను కూడా ప్రేమతో క్షమించాలన్న దయార్ద హృదయుడైన ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. సాటివారి పట్ల ప్రేమ, అవధులు లేని త్యాగంతో కూడిన జీవితం గడపాలన్న పాస్టర్లు ప్రార్థనలు చేస్తున్నారు.

## కొత్త వంగల్లులో రెవెన్యూ సదస్సు



**కొడవలూరు,(విడవలూరు) డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మండలం కొత్త వంగల్లు గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు గ్రామసభ కార్యక్రమం తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు భూ సమస్యలు, ఆధార్ కార్డుల పొందుటకు అర్జీలు స్వచ్ఛందంగా అందజే యవచ్చని రెవిన్యూ అధికారులు తెలిపారు. అదేవిధంగా భూ సమస్యలు రికార్డులు తప్పిదాలు ఉన్నా వాటిని గుర్తించి సవరణ చేయడం భూ వివాదాలకు తావు లేకుండా శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ ఐ, వీఆర్వో, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు పట్ల అప్రమత్తం-సర్పంచ్ అమరేశ్వరి

**వలేటివారిపాలెం డిశంబరు 24, ప్రభాతవార :** ప్రస్తుతం వర్షాల వాతావరణం వలన విద్యుత్ తీగలు పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరిసుబ్బారావు ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నారు. స్థంబాలు, గోడలు సైతం తడిసిఉండడం వలన విద్యుత్ ప్రవాహానికి అనువుగా ఉండడం వలన షార్ట్‌సర్క్యూట్ అయే అవకాశం ఉందని ఆమె తెలిపారు. వీటిపట్ల చిన్నపిల్లతోపాటు ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా చోట్ల వీధిలైట్లు మరమ్మత్తులకు గురైనాయి. ఈ విషయం గమనించిన సర్పంచ్ మంగళవారం గ్రామంలోని పలు ఆవాసప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ స్థంబాలకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలో మౌళిక సమస్యల పరిష్కారానికి అదిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

## సుధీర్‌ని పరామర్శించిన వీబీఆర్



**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ నాయకుడు సుధీర్‌రెడ్డి ఇటీవల కాలంలో యాక్సిడెంట్ గురై తిరిగి కోలుకుంటున్న విశ్రాంతి తీసుకుంటున్న సుధీర్‌ని, మంగళవారం నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న ఆయన నివాసానికి నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి భాస్కర్‌రెడ్డి వెళ్లి సుధీర్‌ని ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తాము అండగా ఉంటామన్నారు. ఏ అవసరం వచ్చినా నేరుగా నాకు ఫోన్ చేయవచ్చని విజయభాస్కర్‌రెడ్డి సుధీర్‌కి తెలిపారు. పరామర్శించిన వారిలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి



**ఇనమడుగు(కోవూరు), డిసెంబరు 24 ప్రభాతవార్త :** గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల్లోని రైతులు ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నా వాటి పరిష్కారం కోసం ఈ సదస్సులను ఉపయోగించుకోవాలన్నారు. వీటితో పాటు ఈనాం భూములు, అసైన్డ్ భూములు, చుక్కల భూములు, తదితర వాటికి సంబంధించి కూడా నిర్ణీత సమాచారంతో వినతిపత్రం ఇస్తే వీలైనంతవరకు తేలికపాటి సమస్యలు అయితే అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామెర్ల ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ సర్వేయర్లు, రైతులు ఉన్నారు.

## సాంబశివపురంలో కావలి ఎమ్మెల్యే పరామర్శ



**బిట్రగుంట డిసెంబర్ 24 ప్రభాతవార్త:** బోగోలు మండలం సాంబశివపురం కు చెందిన టీడీపీ నాయకుడు యర్రాజొన్న శ్రీహరి తల్లి యర్రాజొన్న వెంకటమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం సాంబశివపురంలోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## బోగోలు లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ శాఖ దాడులు



**బిట్రగుంట డిసెంబర్ 24 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉన్నతాధికారులు ఆదేశాలమేరకు జిల్లా ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ విభాగాల శాఖల అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. మండలంలోని బోగోలు చెంచులక్ష్మి పురం నాగులవరం సోమేశ్వర పురం కప్పరాల తిప్ప గ్రామాల్లో దాడులు నిర్వహించారు. సారా తయారీ, సారావిక్రయాలపై ఈ దాడుల్లో దృష్టి పెట్టారు. క్రిస్మస్, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా నాటుసారా తయారీ, విక్రయలాలను అరికట్టాలని ఉద్దేశంతో దాడులు చేపట్టారని కావలి ఎక్సైజ్ సిఐ ఎస్.శ్రీనివాసులు తెలిపారు. అయితే దాడుల్లో ఎక్కడ నేరాలు నమోదు కాలేదని తెలిపారు.. అనంతరం గ్రామస్తులతో అధికారులు సమావేశం నిర్వహించి మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. గ్రామాలలో ఎక్కడైనా నాటు సారా తయారీ, విక్రయాల గురించి తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడులలో జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జె. రమేష్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ సూపరింటెండెంట్ జగదీశ్ రెడ్డి, బుచ్చి ఇంచార్జి సిఐ జలీల్ ఖాన్, కావలి, కోవూరు ఎస్ఐ లు ఎం. దేవిక, మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు. సిబ్బంది పాల్గొన్నారు

## క్రిస్మస్ వేడుకలకు చర్చీల ముస్తాబు



**కోవూరు, డిసెంబరు 24ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో ఉన్న కోవూరు ప్రధాన చర్చి క్రిస్మస్ వేడుకలకు పూర్తిస్థాయిలో ముస్తాబు అవుతుంది. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వంద ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ చర్చిని విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించేలా నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా మండలంలోని లక్ష్మీనగర్, లేగుంటపాడు, పాటూరు, గంగవరం, పోతిరెడ్డిపాలెం లో ఉన్న చర్చిలను విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించేలా చర్యలు తీసుకున్నారు.

## ఎరువుల యాజమాన్య పద్దతులు పాటించాలి



**కోవూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఎరువుల యాజమాన్య పద్దతులు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ సచివాలయంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నాట్లు వేసిన రైతులు జింక్ లోపం నివారణకు మెడిజింక్ అయితే 2 లేక 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలన్నారు. అనంతరమే యూరియా, పొటాష్‌ను వాడాలన్నారు. భాస్వరం ఎరువులు తక్కువ ఖరీదులో పడుతుందని, ఎక్కువ సార్లు కాంప్లెక్స్ ఎరువులను వాడి ఖర్చు ఎక్కువ చేసుకుని నష్టపోవద్దన్నారు. అదేవిధంగా పురుగుమందులు, తెగుళ్ల మందులు విచక్షణారహితంగా వాడడం వలన మిత్ర పురుగులు నశించి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. అదేవిధంగా బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకోని రైతులు పంట భీమా పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు శిరీష, రైతులు ఉన్నారు.

## కృత్రిమ మేదస్సుపై మరింత అవగాహన అవసరం



**కోవూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కృత్రిమ మేదస్సు పై కేఎల్ యూనివర్శిటీ నుంచి వచ్చిన కృత్రిమ మేధా నిపుణులు డాక్టర్ చుండూరి కిరణ్‌కుమార్, డాక్టర్ డానియల్ పెల్లీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేకంగా అవగాహన చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తదితరులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క సంభావ్య అనువర్తనాలను విద్యార్థులకు వివరించారు.

## రైతులకు సరిపడా ఎరువులు వచ్చి ఉన్నాయి

**అల్లూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త:** అల్లూరు సింగపేట ఇసుకపల్లి రైతులకు అవసరమైన యూరియా దుక్కిపిండిలు వచ్చి ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అల్లూరు పడమర సొసైటీ చైర్ పర్సన్ సిహెచ్ రమేష్ బాబు సీఈఓ రాధయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు

## రాఘవరెడ్డి కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన చైర్‌పర్సన్



**బుచ్చి డిసెంబర్ 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలో రాఘవరెడ్డి కాలనీలో త్రాగునీరు కలుషితం అవుతుందని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా దృష్టికి తీసుకొని రాగానే ఆమె రాఘవరెడ్డి నగర్ కాలనీకి చేరుకొని ప్రజలతో మాట్లాడారు. వెంటనే త్రాగునీటి సరఫరా కు సంబందించిన అధికారులకు వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచిం చారు. అలాగే ఆప్రాంతంలో డ్రైనేజి కాలువ పూడిక తీయ్యమని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతు చెత్తను డ్రైనేజి కాలువలో వేయకుండా మున్సిపాల్టీ వారు ఇచ్చే చెత్త బుట్టలలో వేసి పారిశుద్ధ్య కార్మికులకు అందచేయాలని ఆమె సూచించారు.

## 31వేల ఎకరాలు అన్యాక్రాంతం

- ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్న టీడీపీ - మైనార్టీల అభ్యున్నతికి నూతన పథకాలు



**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం :** వక్ఫ్‌బోర్డు ఆస్తులు 67 వేల ఎకరాలకు గాను 32 వేల ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని, వాటిని చట్టపరంగా వెనక్కి తెచ్చేప్రయత్నం చేస్తామని రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అహమద్ షరీఫ్ తెలిపారు. మంగళవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మొహమ్మద్ అహమద్ షరీఫ్, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్‌టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రణాళికబద్దంగా ముందుకు సాగుతోందని షరీఫ్ తెలిపారు. టీడీపీ హయాంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ద్వారా జిల్లాకు 29 కోట్ల రూపాయల సహకారం అదించామని చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రుణం మంజూరు చేయలేదన్నారు. మైనార్టీల కోసం టీడీపీ ప్రభుత్వం కొత్త పథకాలను తీసుకురావడానికి కసరత్తు చేస్తుందని తెలియజేశారు. వక్ఫ్‌బోర్డు పాలనవర్గాన్ని నియమించుకోలేని దుస్థితిలో గత ప్రభుత్వం ఉండేదన్నారు. వక్ఫ్‌ఆస్తుల పరిరక్షణ బాధ్యత టీడీపీ ప్రభుత్వం అబ్దుల్ అజీజ్‌పై ఉంచిందని షరీఫ్ అన్నారు. జిల్లాలోని 2600 ఎకరాలకు గాను కేవలం 600 ఎకరాలు మిగిలి ఉందన్నారు. టీడీపీహయాంలో నెల్లూరు జిల్లాలో 8 షాదీ ఖానాలు నిర్మించామని పేర్కొన్నారు. బాలుర రెసిడెన్షియల్ స్కూల్ కోసం టీడీపీ హయాంలో 10 నుంచి 11 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే అనిల్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు స్థలంపై స్టే తీసుకొని వచ్చాడని వివరించారు. తిరిగే వేరే స్థలంలో బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మించాడమని వెల్లడించారు. టీడీపీ హయాంలో మాత్రమే మైనార్టీలకు మేలు జరిగింది. టీడీపీ ఇచ్చిన మూడు అసెంబ్లీ సీట్లలో మైనార్టీలు ఘన విజయం సాధించారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఏడు స్థానాల్లో నిలబెట్టినా ముస్లిం సామాజిక వర్గం సహకరించలేదంటే వైసీపీ ముస్లిలకు ఎంతటి అన్యాయం చేసిందో అందరూ గ్రహించాలన్నారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చి ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసిందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాజధాని ఏర్పాటు అవుతుందన్న నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. మైనార్టీలను ప్రోత్సహించే వ్యక్తి చంద్రబాబు మాత్రమే మైనార్టీలను ఆర్థికంగా విద్య పరంగా దృఢంగా చేయాలన్న సంకల్పంతో ఉన్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా వక్ఫ్‌బోర్డు బోర్డును నిర్వీర్యం చేశారని, 67వేల ఎకరాలకు గాను32 వేల ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన భూములను చట్టపరంగా వెనక్కి తెచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. మిగిలి ఉన్న భూములకు జియో ట్యాగింగ్ చేసి సంపద సృష్టించే చర్యలు తీసుకుంటామని వివరించారు. వక్ఫ్‌బోర్డులో ఉండేవి వ్యక్తుల ఆస్తులు కాదు భగవంతుడి ఆస్తులని ఆయన వివరించారు. వక్ఫ్ ఆస్తులను పరిశ్రమలకు వ్యాపారాలకు 33 సంవత్సరాలు లీజుకు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. సాధ్య అసాధ్యాలను పరిశీలించి వక్ఫ్ ఆస్తులతో సంపదను సృష్టించి ముస్లింల సంక్షేమానికి ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ గర్వంగా చెప్పుకునే విధంగా వక్ఫ్‌బోర్డును నిలబెడతానన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, సాబీర్ ఖాన్, నన్నేసాహెబ్, రియాజ్, మైజుల్లా హుస్సేని, రసూల్, అస్లాం, సుభాహన్, సిరాజ్, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

